క్లుప్తంగా

వాహనాల తనిఖీ



వాజేడు: మండల పరిధిలో కృష్ణాపురం గ్రామం వద్ద జాతీయ రహదారిపై పేరూరు ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు మంగళవారం వాహన తనిఖీలను నిర్వహించారు. జాతీయ రహదారిపై వచ్చి వెళ్లే ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయడంతో పాటు అందులోని బ్యాగులను సోదాలు చేశారు.

అసాంఘిక చర్యలకు పాల్పడితే చర్యలు



చిట్యాల: అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని, ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మండలంలోని చల్లగరిగ, చింతకుంట రామయ్యపల్లి గ్రామాలను మంగళవారం సందర్శించి అక్కడి ప్రజలతో మాట్లాడారు. ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ ప్రజలు స్వయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికలలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు. గ్రామాలలో అల్లర్లకు పాల్పడితే పోలీసులకు లేదా 100కు ఫోన్‌చేయాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా వాహన తనిఖీలు, బైండోవర్లు కొనసాగుతాయని అన్నారు. జిల్లాలో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆయన వెంట డీఎస్పీ రాములు, సీఐ వే ణుచందర్, చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల, రేగొండ, గణపురం ఎస్సైలు జంగిలి రమేష్, జాడి శ్రీధర్, సుధాకర్, శ్రీకాంత్‌రెడ్డి, సాంబమూర్తి ఉన్నారు.

రవీందర్‌కు జాతీయ సేవారత్న అవార్డు



మొగుళ్లపల్లి: మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ చాట్ల రవీందర్ జాతీయ సేవారత్న అవార్డు అందుకున్నాడు. పేద ప్రజలకు వైద్య సేవలు అందించిన రవీందర్ సేవలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం సేవారత్న అవార్డు అందుకున్నారు. అనంతరం రవీందర్‌ను ఘనంగా సన్మానించారు. తనకు అవార్డు వచ్చేందుకు కృషిచేసిన జిల్లా అధ్యక్షుడు తాటికంటే ఐలన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ కుమారస్వామికి రవీందర్ ధన్యవాదాలు తెలిపారు.

కిసాన్‌సెల్ ఉపాధ్యక్షుడిగా చిరంజీవి



కాటారం: కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన డొంగిరి చిరంజీవి నియమితులయ్యారు. ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి మంగళవారం నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన శ్రీధర్‌బాబు, శ్రీనుబాబుతో పాటు మండల నాయకులకు చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రెస్‌క్లబ్ కమిటీ ఎన్నిక



మహదేవపూర్: మహదేవపూర్ మండల ప్రెస్‌క్లబ్ కమిటీని సీనియర్ పత్రికేయుడు సట్ల మురళి, జిల్లా యునియన్ నాయకులు వేల్పుల వెంకటేష్, ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా జాగరి అశోక్, ఉపాధ్యక్షుడిగా తుటి చేర్ల దుర్గయ్య, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ షఫీ, సంయుక్త కార్యదర్శిగా చీర్లవంచ రమేష్, కోశాధికారిగా వీరగంటి రాజమౌళిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కాట్రేవుల లచ్చయ్య, పరమరాజుల శివకుమార్, నజీర్, ముబీన్, జమీల్, అడప రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతా దినోత్సవం

ములుగు రూరల్: జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని మండలంలోని బరిగలోనిపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ..దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించిన మహనీయుడు వల్లభాయ్ అని కొనియాడారు. ఉప ప్రధానమంత్రిగా ఎన్నో సేవలందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రతన్‌సింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో అటవీశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని అటవీశాఖ అధికారి చంద్రమౌళి ప్రారంభించారు. ర్యాలీ అటవీశాఖ కార్యాలయంలో ప్రారంభమై జగదాంబా సెంటర్ మీదుగా దుర్గమ్మ గుడి సెంటర్, అంబేడ్కర్ సెంటర్, వేప చెట్టు మీదుగా శివాలయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది దేవయ్య, ప్రణవి, సతీష్, కవిత, తదితరులు ఉన్నారు.

కన్నాయిగూడెం: జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజలు ఐక్యతతో ఉండాలని ఐకమత్యమే మహాబలమని 39/ఏ బెటాలియన్ ఇన్‌స్పెక్టర్ విపిన్‌దాస్ అన్నారు.వ్యాయమంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. యువత నిత్యం వ్యాయమం చేయాలని పిలుపునిచ్చారు. తుపాకులగూడెం నుంచి రన్నింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్,సివిల్,సీఆర్పీఎఫ్ సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.



ములుగు రూరల్: వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న విద్యార్థులు



కన్నాయిగూడెం: తుపాకులగూడెంలో..



వెంకటాపురం(కె): ర్యాలీని ప్రారంభిస్తున్న అటవీశాఖ అధికారి చంద్రమౌళి

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



కన్నాయిగూడెం: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సీతక్క



ములుగు రూరల్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న రేవంత్‌రెడ్డి

కన్నాయిగూడెం: మండలంలోని వివిధ గ్రామలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. మండల అధ్యక్షుడు అప్సర్ పాషా ఆధ్వర్యంలో చేరగా వారికి ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క కండువా కప్పి ఆహ్వానించారు. ముప్పనపల్లికి చెందిన బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చింతకుంట్ల వెంకటయ్య, మండల ఉప అధ్యక్షుడు చిట్టం శ్రీనువాస్, సొసైటీ మాజీ డైరెక్టర్ బుద్దె నారాయణ, గూర్రేవులకు ఉప సర్పంచ్ నాగేశ్వర్‌రావు, పూజరి సత్యనారాయణ, మధుకర్, రామయ్య పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ సభ్యులు అబ్బురమేష్, మండల ఇన్‌చార్జి జాడి రాంబాబు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ములుగు రూరల్/ములుగు: జిల్లా కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో సోమవారం పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు రియాజ్‌మిర్జా, వార్డు సభ్యుడు అజయ్ నాయక్, ఒజ్జల కుమార్‌యాదవ్, వలిపాషా, ఫయాజ్, అబ్దుల్ రఫ్, అలిభాయ్, ఖలీద్, పేరబోయిన భానుప్రసాద్‌యాదవ్, అప్రోజ్, అశ్రఫ్, అధిల్, ముక్రమ్, నద్దునూరి రమేష్ చేరారు. కాగా, పార్టీలో చేరిన వారితో సీతక్క మంగళవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ , వంగ రవియాదవ్, పైడాల ఓం ప్రకాష్, కుతుబుద్దిన్, బోడ రఘు, షకిల్, బొంతల వేణుయాదవ్, జాఫర్, హాజిపాషా, జహీర్, తదితరులు పాల్గొన్నారు.

పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు



ఏటూరునాగారం: పార్టీలోకి ఆహ్వానిస్తున్న లక్ష్మణ్‌బాబు

ఏటూరునాగారం: సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులయ్యే ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు అన్నారు. మంగళవారం పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, కుమ్మరి చంద్రబాబు, జాడి భోజరావు, ఉమ్మగారి యాకయ్య, చీర్ల వెంకటరెడ్డి అధ్వర్యంలో మండల కేంద్రంలోని 6వ వార్డులోని నందమూరి నగర్ కాలనీకి చెందిన సుమారు 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం డైరెక్టర్ తాడూరి రఘు, గండేపల్లి నర్సయ్య, మెరుగు వెంకటేశ్వర్లు, వావిలాల ముత్తయ్య, బాసాని శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో పార్టీలో చేరారు. తుపాకులగూడెం సర్పంచ్ సూర్యనారాణ అతడి అనుచరులతో పార్టీలో చేరగా జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే గ్రామానికి ఆలం భాస్కర్ అలీయస్ సుకుదేవ్, బుట్టాయిగూడెంకు చెందిన మరగోని రాజు గౌడ్ బీఆర్ఎస్‌లో చేరారు. వీరి వెంట జిల్లా రైతు బంధు అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, సీనియర్ నాయకులు కావిరి చిన్నికృష్ణ, పూజరి కిషోర్, మటం వెంకటేష్, యూత్ అధ్యక్షుడు నరెడ్ల అశోక్, ఎస్సీసెల్ అధ్యక్షుడు సునార్కని వెంకటయ్య, తుమ్మ మల్లారెడ్డి, ఆలాం రాంబాబు, భిక్షపతి, ఏటూరు సర్పంచ్ ప్రభాకర్, సుధాకర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఏటూరునాగారం: వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సుచరిత గ్రామస్తులకు సూచించారు. మంగళవారం మండలంలోని రొయ్యూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గోగుపల్లి హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లోని పాప్కాపూర్ గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుచరిత గ్రామస్తులకు సాధారణ వైద్య పరీక్షలతో పాటు డెంగీ జ్వరాలు వచ్చిన వారికి రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. చలికాలంలో వాతావరణ మార్పు వల్ల వచ్చే జ్వరం, జలుబు, దగ్గు లాంటి వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా ఎల్లప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జైల్ బాబు, ఆశ వెంకటలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సుచరిత



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి

వాజేడు: మండల పరిధిలోని కొంగాల గ్రామంలో మంగళవారం వైద్యాధికారి కొమరం మహేందర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ర్యాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించారు. గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి జ్వరాలతో బాధపడుతున్న వారిని, నీరసంగా ఉన్న వారిని గుర్తించి మందులను ఇవ్వడంతో పాటు రక్త నమూనాలను సేకరించారు. గర్భిణులు, బాలింతలను పరీక్షించి మందులను అందజేశారు. రక్తపోటు, మధుమేహం ఉన్న వారిని పరీక్షించి నెలసరి మందులను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మహేందర్ గ్రామస్తులతో మాట్లాడుతూ.. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, దోమ తెరలను వాడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గోళాలు, డ్రమ్ములపై మూతలు ఉంచుకోవాలని చెప్పారు. కోటిరెడ్డి, వెంకట రమణ, శేఖర్, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

వారంటీ లేని ఆరు గ్యారంటీలు వద్దు

● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

గోవిందరావుపేట: వారంటీ లేని ఆరు గ్యారంటీల పథకం వద్దు, కేసీఆర్ సంక్షేమ పథకాలే ముద్దు అని జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మండల పరిధిలో ఆమె మచ్చాపూర్, బుస్సాపూర్, చల్వాయి, గోవిందరావుపేట, దుంపెల్లిగూడెం, రాంనగర్, పస్రా, మొద్దులగూడెం, లక్ష్మీపురం, చంద్రుతండా, కర్లపల్లిలో ఇంటింటా తిరుగుతూ కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి చెబుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ప్రజల బతుకులు ఆగం అవుతాయన్నారు. ప్రజలకిచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేసి సామాన్య ప్రజానికానికి అండగా నిలిచిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలనకు కర్ణాటక రాష్ట్రంలో తలెత్తుతున్న పరిస్థితులే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు, గ్రంథాలయం చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు, రైతుబంధు కోఆర్డినేటర్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళా కేంద్రంలో వైద్యపరీక్షలు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఎస్సీ మర్రిగూడెం ఆరోగ్య మహిళా కేంద్రంలో మహిళలకు ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా 83 మంది మహిళలకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. 54 మంది వద్ద నుంచి రక్త నమూనాలను సేకరించారు. సేకరించిన రక్త నమూనాలను పరీక్షలకు ములుగు ఏరియా వైద్యశాలకు పంపించినట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



మహిళలతో వైద్యాధికారి భవ్యశ్రీ

మావోయిస్టులకు ఆశ్రయం కల్పించొద్దు



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై నరేష్

మల్లూర్: గ్రామస్తులు మావోయిస్టులకు ఆశ్రయం కల్పించొద్దని కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ అన్నారు. మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయతీలోని పీవీనగర్‌లో మంగళవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగాం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ.. గుడుంబా తయారీకి దూరంగా ఉండాలని సూచించారు. ఎలక్షన్ సమయంలో గొడవలకు దిగకూడదని, ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు జరిగేలా సహరించాలని కోరారు. గ్రామల్లో అనుమానస్పద వ్యక్తులు సంచరిస్తే సమాచారం అందించాలని వెల్లడించారు. సివిల్, టీఎస్ఎస్‌పీ పోలీసులు పాల్గొన్నారు.

ముక్కిడిపోషమ్మ ఆలయంలో పూజలు

మంగపేట: మండలంలోని మంగపేట, కోమటిపల్లి గ్రామాల మధ్య గల ముక్కిడి పోషమ్మ ఆలయంలో గిరిజనేతరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏజెన్సీలో తమకు ఎలాంటి హక్కులు లేకుండా ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలకు అర్హత లేక పోవడంపై తాము సార్వత్రిక ఎన్నికల్లో ఓట్లు ఎందుకు వేయాలి అనే విషయంపై కార్యాచరణ రూపొందించేందుకు మంగళవారం సమావేశం నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామంలో గిరిజనేతర ఐక్యవేదిక గ్రామ కమిటీలను ఏర్పాటు చేసేందుకు చర్చించారు. అన్ని గ్రామాలకు చెందిన ఒక్కొకరితో మండల ఐక్యవేదిక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అనంతరం ఇప్పటికే సమస్య పరిష్కారం కోసం గత కొన్నేళ్లుగా కోర్టులను ఆశ్రయించిన పలువురు గిరిజనేతర నాయకులను కలిసి విషయంపై చర్చించారు.



పూజలు నిర్వహిస్తున్న గిరిజనేతర నాయకులు

కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



ములుగు రూరల్: మాట్లాడుతున్న భాస్కర్



గోవిందరావుపేట: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ములుగు రూరల్: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కత్తెరపల్లి భాస్కర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు తప్పకుండా ఆదరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎల్లావుల అశోక్‌యాదవ్, కొనుపుల సంపత్, ఓరుగంటి అనిల్, రాంబాబు, ఇంద్రసేనారెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీతక్క గెలుపు ఖాయం

ఎస్ఎస్ తాడ్వాయి: ఎమ్మెల్యేగా సీతక్క భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ఊరట్టం మాజీ ఎంపీటీసీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు సొలం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలో ఊరట్టంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. వచ్చే ప్రభుత్వంలో సీతక్క ముఖ్యమైన పదవిలో ఉండి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు రవీందర్, మాజీ సర్పంచ్ కడారి రామస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సయ్య, సీనియర్ నాయకులు కిరణ్, శ్రీనివాస్, రాజయ్య, మల్లక్క, సరిత, నేతాజీ, స్వామి, లింగరావు, శేఖర్, సురేందర్, కార్తీక్ పాల్గొన్నారు.

గోవిందరావుపేట: మండలంలోని చల్వాయి, సోమలగడ్డ, పస్రా, కర్లపల్లి, దుంపెల్లిగూడెం, కోటగడ్డ, ముత్తాపూర్, మొద్దులగూడెం, బాలాజీనగర్, గాంధీనగర్ గ్రామాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో ఎంపీటీసీలు గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్, చాపల ఉమాదేవి నరేందర్ రెడ్డి, గోపిదాసు ఏడుకొండలు జిల్లా కార్యనిర్వహణ కార్యాదర్శి జంపాల చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించాలి

మల్లూర్: మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యూవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో తాగు నీరు, స్నానపు గదుల్లో వేడి నీరు తదితర సమస్యలు వెంటడుతూన్నాయని తెలిపారు. సరైన సమయానికి టీచర్లు రాక విద్య బోధన కూడ సక్రమంగా లేదని ఆరోపించారు. ఉన్నాతాధికారులు స్పందించి పాఠశాలలో సౌకర్యాలు కల్పించడంతో పాటు టీచర్లు సమయ పాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

గుడుంబా పట్టివేత



నిందితుడిని చూపుతున్న పోలీసులు

వాజేడు: మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామం వద్ద మగళవారం గుడుంబా తీసుకువస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు పేరూరు ఎస్సై రమేష్ తెలిపారు. వాహనాలను తనిఖీ చేస్తుండగా ద్విచక్రవహనంపై ఛత్తీస్‌గఢ్ నుంచి 140 లీటర్ల గుడుంబాను గుమ్మడి దొడ్డి గ్రామానికి గుమ్మడి విశ్వనాథం తరలిస్తున్నాడు. ఈ మేరకు అతడిని పట్టుకుని దిచక్రవాహనం సీజ్ చేసి గుడుంబాను స్వాధీనం చేసుకుని అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బీజేపీ ప్రభుత్వం వస్తేనే అభివృద్ధి

రేగొండ: కేంద్రంతో పాటు రాష్ట్రంలో కూడా బీజేపీ ప్రభుత్వం వస్తేనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, రేగొండ సర్పంచ్ ఏడునూతుల నిశీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం రేగొండ మండలంలోని రావులపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూపాలపల్లిలో బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ప్రతి సంవత్సరం నిరుద్యోగ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బుచ్చిరెడ్డి, లింగారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి పెండల రాజు నాయకులు రమణారెడ్డి, పున్నం రఘు, శంకర్, క్రాంతి, వరప్రసాద్, మల్లారెడ్డి పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న నిశిధర్ రెడ్డి

పౌర హక్కుల దినోత్సవం

వాజేడు: మండల పరిధిలోని కొప్పుసూరు గ్రామంలో మంగళవారం వాజేడు ఎస్సై వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ.. సమాజ శ్రేయాస్సు గురించి వివరించారు. యువత సన్మార్గంలో నడవాలని సూచించారు.



మాట్లాడుతున్న ఎస్సై